R.N.I. No. TEL TEL/2014/5772
PORU TELANGANA Telugu Dail

# పోరు తెలంగాణ

డిజిటల్ తెలుగు దినపత్రిక

కరీంనగర్ సంపుటి : 11 సంచిక : 222 గురువారం 10 జూలై 2025 ఎడిటర్ : కొండ ప్రవీణ్ కుమార్ పేజీలు : 04 వేల : 04

రిపోర్టర్లు కావలెను పోరు తెలంగాణ
తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న
పోరు తెలంగాణ తెలుగు పత్రికకు జిల్లా వారిగా స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గాల వారిగా ఆర్.సి. ఇంచార్జీలు
మండలాల వారిగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత, కొత్తవారికి అవకాశం ఉంటుంది.
పోరు తెలంగాణ
మరిన్ని వివరాలకు సంప్రదించండి
9440019875, 8555918136

## తెలంగాణకు ఎరువుల కొరత తీరుస్తాం

- సీఎం రేవంత్ రెడ్డి వినతికి స్పందించిన కేంద్రం




హైదరాబాద్ : తెలంగాణ రైతులకు ఎరువుల కొరత లేకుండా అన్ని విధాలా సహకారం అందిస్తామని కేంద్ర రసాయన, ఎరువుల శాఖ మంత్రి జేపీ నడ్డా హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. మంగళవారం ఢిల్లీ లో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నేతృత్వంలోని బృందం కేంద్ర మంత్రి ని కలిసి రాష్ట్రానికి సరిపడా యూరియా , ఎరువులు సరఫరా చేయాలని కోరారు. ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి జూలై, ఆగస్టు నెలల్లో యూరియాను నిరాటంకంగా సరఫరా చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తి పై స్పందించిన కేంద్ర మంత్రి నడ్డా రైతుల అవసరాలను తీర్చడానికి మద్దతు ఇస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ కు అవసరమైన మేరకు సరఫరా ఉండేలా చూసుకోవాలని ఎరువుల శాఖ అధికారులను ఆదేశించారు. యూరియాను వ్యవసాయేతర అవసరాలకు మళ్లించకుండా, రాష్ట్రంలోని వివిధ జిల్లాలకు సమానంగా ఎరువులు పంపిణీ అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వ అధికారులను కోరారు. ఇదే సమయంలో తెలంగాణలో యూరియా వినియోగం పెరుగుతుండటంపై కేంద్ర మంత్రి నడ్డా ఆందోళన వ్యక్తం చేశారు. 2023-24 యాసంగి తో పోలిస్తే 2024-25 యాసంగి లో యూరియా అమ్మకాలు 21% అధికమయ్యాయని అన్నారు. రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడానికి కేంద్రం ప్రణామ్ పథకం ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రోత్సాహకాలు అందిస్తుందని ప్రస్తావించారు.

## మైనార్టీల హక్కులు, మతసామరస్యం కోసం కృషిచేసే ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి

- గ్రంథాలయాల సంస్థ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎం డి రియాజ్ పిలుపు

హైదరాబాద్ : ఆవాజ్ 3వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరించిన గ్రంథాలయాల సంస్థ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎం డి. రియాజ్‌మైనార్టీల హక్కుల సాధనకు, లౌకికవాదం కోసం కృషిచేసే ఆవాజ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని గ్రంథాలయాల సంస్థ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ ఎం డి రియాజ్ పిలుపునిచ్చారు. ఆవాజ్ తెలంగాణ 3వ రాష్ట్ర మహాసభల పోస్టర్ ను ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండి అబ్బాస్, హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు అబ్దుల్ సత్తార్, అబ్దుల్ లతీఫ్, నసీరుద్దీన్, మెహబూబ్ తదితరులతో కలిసి అఫ్జల్ గంజ్ లోని లైబ్రరీల సంస్థ రాష్ట్ర కార్యాలయంలో డాక్టర్ రియాజ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీల ఆర్థిక, సామాజిక, విద్య, వైద్య, ఉపాధి తదితర సమస్యలపై ఆవాజ్ కృషి చేస్తున్నదని దేశంలో లౌకికవాదాన్ని మతసామరస్యాన్ని కాపాడడానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నదని, ఇలాంటి సంస్థ మూడో మహాసభలు జరుపుకోవడం సంతోషించదగిన విషయమని, ఈ మహాసభలకు అందరూ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. మత విద్వేషాలు రెచ్చగొట్టి, ప్రజల మధ్య చీలికలు తెచ్చి రాజకీయ పబ్బం గడుపుకుంటున్న స్థితిలో దేశ రాజకీయాలు ఉన్నాయని, ఈ నేపథ్యంలో మతసామరస్యం బోధించి ప్రజలని ఐక్యం చేసి, వారి సమస్యలు పరిష్కారం చేయాలని పోరాటం చేసే సంస్థలు తక్కువగా ఉన్నాయని, అలాంటి కృషి చేస్తున్న ఆవాజ్ బలోపేతం కావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు.

## తెలంగాణ రాష్ట్రం నగర రాజ్యం శరవేగంగా అభివృద్ధి చెందుతుంది

హైదరాబాద్ : ఆధునికత, అభ్యుదయానికి తెలంగాణ రాష్ట్రం కేంద్రంసామాజిక న్యాయం, సమానత్వం, సమగ్రతలు రాష్ట్ర విధానాలుతెలంగాణ రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంబలమైన, విప్లవాత్మక నిర్ణయాల కోసం CFO లు టెక్నాలజీని ఒడిసిపట్టాలితెలంగాణ రాష్ట్రం ఒక నగర రాజ్యం, రాష్ట్రంలో పట్టణాల సంఖ్య గణనీయంగా ఉంది, ఆధునికత అభ్యుదయానికి కేంద్రంగా రాష్ట్రం రోజురోజుకు శర వేగంగా అభివృద్ధి చెందుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ లోని ఓ ప్రైవేటు హోటల్లో కాన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ఆధ్వర్యంలో నిర్వహించిన CFO ల (చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్స్) సదస్సులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఔటర్ రింగ్ రోడ్డు ఫలితాలను మనం చూసాం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం రీజినల్ రింగ్ రోడ్డును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తుందని వివరించారు. రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణంతో ఫార్మా, ఐటీ కంపెనీలతోపాటు హౌసింగ్, అగ్రికల్చర్, హ్యాండ్లూమ్స్ వంటి అనేక రకాల పారిశ్రామిక క్లస్టర్ల నిర్మాణం జరుగుతుందని డిప్యూటీ సీఎం వివరించారు. హైదరాబాద్ కు ప్రపంచం నలుమూలల నుంచి పెట్టుబడులు తరలివస్తున్నాయని తెలిపారు. లండన్ లోనీ ఎంజుమీా నది మాదిరిగా హైదరాబాద్ నగరంలో మూసి నదిని పారించేందుకు మూసి పునర్జీవనం ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెలిపారు. పెట్టుబడులకు హైదరాబాద్ పట్టణం, తెలంగాణ రాష్ట్రం స్వర్గ ధామం లాంటిదని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న కార్మికులు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తక్కువ ధరకు లభిస్తారు, చక్కటి వాతావరణం, కాలుష్య రహితం, 24 గంటలు నాణ్యమైన విద్యుత్ సరఫరా వంటి అనేక అంశాలు పెట్టుబడులను ఆకర్షిస్తున్నాయని డిప్యూటీ సీఎం తెలిపారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులను సృష్టించడమే లక్ష్యంగా రాష్ట్రంలోని 100 ఐటిఐ లను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా మార్చామని తెలిపారు. ప్రస్తుతం హైదరాబాదులో హైదరాబాద్, సికింద్రాబాద్, సైబరాబాద్ మూడు సిటీలు ఉన్నాయి త్వరలో ఫ్యూచర్ సిటీ ఫోర్త్ సిటీ గా అందుబాటులోకి రాబోతుందని తెలిపారు. ఫ్యూచర్ సిటీలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రపంచవ్యాప్తంగా పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపుతున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో పారిశ్రామికవేత్తలు కీలకం రాష్ట్ర అభివృద్ధికి, ఉపాధి కల్పన, సంపద సృష్టికి పారిశ్రామికవేత్తల సలహాలు సూచనలు స్వీకరించి అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని డిప్యూటీ సీఎం పారిశ్రామికవేత్తలకు భరోసా ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను తమ కుటుంబ సభ్యులుగా పరిగణిస్తుంది, కలిసి సాగుదాం రాష్ట్రంలో మార్పుకు శ్రీకారం చూడదామని డిప్యూటీ సీఎం తెలిపారు. పారిశ్రామికవేత్తలు జూ= నిధులను పాఠశాలలు, నాలెడ్జ్ సెంటర్ల కోసమే కాకుండా రైతులు, మహిళల ప్రగతి కోసం కూడా ఖర్చు చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సూచించారు. మారుతున్న ప్రపంచంలో ఫైనాన్స్ రంగం కేవలం లెక్కల పరిరక్షణకే పరిమితం కాలేదు, జఖీూ లు ఇప్పుడు సంస్థల దశను నిర్దేశించే మార్గదర్శకులు అని ఇప్పుడు సీఎం తెలిపారు. జఖీూ లు వ్యూహకర్తలుగా, సాంకేతిక నిపుణులుగా ప్రమాదాల నిర్వహణలో శిల్పులుగా మారాలని డిప్యూటీ సీఎం సూచించారు.

సాంకేతిక యుగంలో ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, అనలి టిక్స్, ఆటోమేషన్ ఇవన్నీ గొప్పల కోసం చెప్పుకునే మాటలు కాదు నిర్ణయాలు తీసుకునే విధానాన్ని ఇవి మార్చి వేస్తున్నాయని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ వల్ల ఎన్నో రంగాల్లో సామర్థ్యం పెరిగిన దాఖలాలు మనకు ఉన్నాయి అన్నారు. లైఫ్ సైన్స్ నుంచి మొదలు పెడితే లాజిస్టిక్స్, మ్యానుఫ్యాక్చరింగ్ నుంచి పరిపాలన వరకు సామర్థ్యం పెరిగిందని తెలిపారు. జఖీూ లు ఆర్థిక నాయకులుగా ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఓడిసిపట్టాలి, కేవలం ఆపరేషన్ సామర్థ్యం కోసం కాకుండా బలమైన వ్యూహాత్మక నిర్ణయాల కోసం టెక్నాలజీ పై పట్టు సాధించాలని సూచించారు. తెలంగాణ రాష్ట్రంలో ఈ తరహా ఆశయాలకు అనువైన వాతావరణం ఉన్నది, ప్రగతిశీల విధానాలు, మంచి మౌలిక సదుపాయాలు, నవ ఆవిష్కరణల పట్ల స్ఫూర్తి, లైఫ్ సైన్సెస్, గ్రీన్ పవర్, పరిశ్రమల పెట్టుబడులకు తెలంగాణ ఒక ఆకర్షణీయ గమ్యంగా మార్చాయని తెలిపారు. అయితే అభివృద్ధిని కేవలం ఆర్థిక ఉత్పత్తిలోనే కొలవలేము, దాని ప్రయోజనాలు ఎంత మేరకు అందరికీ చేరుతున్నాయో కూడా చూడాలి అన్నారు. సామాజిక న్యాయం, సమానత్వం, సమగ్రతలు ప్రజా ప్రభుత్వ పాలనలో కేంద్ర బిందువులు అని తెలిపారు. ఈ దృష్టితోనే రాష్ట్రంలో ఎన్నో కీలక కార్యక్రమాలు చేపట్టామని వివరించారు. అన్ని వర్గాల విద్యార్థులకు సమానమైన, నాణ్యమైన విద్యను అందించేందుకు ఇంటర్నేషనల్ స్టాండర్డ్స్ తో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మిస్తున్నాం అన్నారు. ఒక్కో పాఠశాలను 25 ఎకరాల్లో 200 కోట్లు వెచ్చించి నిర్మిస్తున్నట్లు తెలిపారు.



## కార్మిక చట్టాలను సవరించడం మానుకోవాలి

- కార్మిక వ్యతిరేక విధానాలకు బీజేపీ స్వస్తి చెప్పాలి
- భారత్ బంద్ కు మద్ధతు ప్రకటించిన తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కవిత

హైదరాబాద్ : కార్మిక చట్టాలను సవరించడాన్ని కేంద్ర ప్రభుత్వం విరమించుకోవాలని, కార్మిక వ్యతిరేక విధానాలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం స్వస్తి చెప్పాలని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 10 కేంద్ర కార్మిక సంఘాలు నిర్వహించిన భారత్ బంద్ కు మద్ధతు ప్రకటించారు. బీఆర్ఎస్ పార్టీ కూడా భారత్ బంద్ కు మద్ధతిచ్చినట్లు గుర్తు చేశారు. బుధవారం నాడు ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ... 2014లో కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కార్మికుల హక్కులు హరిస్తోందని మండిపడ్డారు. ముఖ్యంగా కార్మికుల సామాజిక భద్రతను గాలికి వదిలేసిందని విమర్శించారు. కేవలం పెట్టుబడిదారులకు, పారిశ్రామికవేత్తలకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వత్తాసు పలుకుతోందని ఆరోపించారు. దురదృష్టవశాత్తు 2014 నుంచి కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం చాలా సార్లు సవరించి బ్యాక్ డోర్ విధానాలకు తెరలేపిందని ఎండగట్టారు. కార్మిక చట్టాలను సవరించిడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు.

పరిశ్రమల్లో ప్రమాదాలు జరిగినప్పుడు కార్మికులకు భద్రత లేకుండా పోతోందని, అందుకు ఇటీవల హైదరాబాద్ లో ఒక పరిశ్రమలో జరిగిన ప్రమాదమే ఒక ఉదాహరణ అని తెలిపారు. తెలంగాణ జాగృతి రైల్ రోకోకు యాదవ సంఘం, సోమవన్షి ఆర్య క్షత్రియ సంఘం మద్ధతుస్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు కేంద్ర ప్రభుత్వం ఆమోదముద్ర వేయాలన్న డిమాండ్ తో ఈ నెల 17వ తేదీన తెలంగాణ జాగృతి తలపెట్టిన రైల్ రోకో నిరసన కార్యక్రమానికి జాతీయ యాదవ హక్కులు పోరాట సమితి, సోమవన్షి ఆర్య క్షత్రియ సమాజ్ ఉన్నతి మండల్ సంఘాలు మద్ధతు ప్రకటించాయి. ఈ మేరకు బుధవారం నాడు యాదవ సంఘం జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్, సోమవన్షి ఆర్య క్షత్రియ సంఘం అధ్యక్షుడు చంద్రకాంత్ చవాన్ నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసి మద్ధతు లేఖను అందజేశారు. రైల్ రోకోలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని ఆ సంఘాల నాయకులు ప్రకటించారు. ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో జరుగుతున్న బీసీ పోరాటంలో జరిగే అన్ని పోరాటాల్లో పాల్గొంటామని, ఎమ్మెల్సీ కవితకు అండగా నిలుస్తామని స్పష్టం చేశారు.

## మోడీ కార్పొరేట్ విధానాల పైన కార్మికుల తిరుగుబాటు..

- సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్
- చర్లపల్లి పారిశ్రామిక వాడలో లో సమ్మె సక్సెస్..

హైదరాబాద్ : బడా పారిశ్రామికవేత్తలైన ఆదానీ, అంబానీకి దేశ సంపదను అప్పగిస్తూ, కార్మికుల హక్కులను తాకట్టు పెట్టే విధంగా మోడీ ప్రభుత్వం పనిచేస్తోందని, కార్మిక చట్టాలను కుదించి, నాలుగు లేబర్ కోడ్స్ పేరుతో కార్మికుల రక్షణను తొలగించడమే ఇందుకు నిదర్శనమని సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ పేర్కొన్నారు. చర్లపల్లి పారిశ్రామిక వాడలో బుధవారం జరిగిన సార్వత్రిక సమ్మె విజయవంతంగా కొనసాగింది. కేంద్ర, రాష్ట్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు సిఐటియు ఆధ్వర్యంలో ఈ సమ్మె నిర్వహించబడింది. సమ్మెను సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు



చేస్తోందని, కార్మికులను బానిసలుగా మార్చే నలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 20న జరగాల్సిన సమ్మెను జమ్మూ కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రదాడుల కారణంగా జూలై 9కి వాయిదా వేశామని తెలిపారు. అయితే కేంద్రం అదే సమయంలో దుర్మార్గంగా కార్మిక వ్యతిరేక కోడ్స్‌ను అమల్లోకి తెచ్చిందని ఆరోపించారు. ఫెసిలిటేట్ సిస్టంలు, ఈజీ ఆఫ్ డూయింగ్ బిజినెస్ పేరిట కార్మిక హక్కులపై దాడి జరుగుతోందని, 8 గంటల పని దినాన్ని 10 గంటలకు పెంచడముతో పాటు మహిళలను రాత్రి డ్యూటీలకు బంధించడమే కాకుండా, కార్మిక సంఘాల స్వాతంత్ర్యాన్ని అణచివేయడమే ప్రభుత్వ లక్ష్యమని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఐఎన్టీయూసీ, ఎఐటీయూసీ, హెచ్ఎంఎస్, సిఐటియు, టీయూసీఐ, ఐఎఫ్టీయూకు చెందిన సంఘాలతో పాటు స్వతంత్ర ఫెడరేషన్లు కూడా ఈ సమ్మెలో పాల్గొన్నాయని తెలిపారు.

మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జె.చంద్రశేఖర్ మాట్లాడుతూ.. స్వాతంత్ర్యానికి ముందే సంపాదించిన 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను కుదించి నలుగు కోడ్స్‌గా మార్చడం ద్వారా పర్మినెంట్ ఉద్యోగ భద్రతకు ముప్పు ఏర్పడిందన్నారు.

చర్లపల్లి ఇండస్ట్రియల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు మాట్లాడుతూ.. కార్మిక హక్కుల రద్దు జరుగుతున్న ఈ సమయంలో ఉద్యమం ఆగిపోదని, పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ సమ్మెలో భాగంగా చర్లపల్లి పారిశ్రామిక వాడలోని పరిశ్రమల కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం కార్మికులు బైక్ ర్యాలీ నిర్వహించారు. "సిఐటియు జిందాబాద్", "లేబర్ కోడ్స్ రద్దు చేయాలి" అనే నినాదాలతో చర్లపల్లి పారిశ్రామిక వీధులన్నీ మారుమోగాయి. సమ్మె విజయవంతం కావడానికి కృషి చేసిన పరిశ్రమల యూనియన్ నేతలకు, కార్మికులందరికీ సిఐటియు తరపున జి. శ్రీనివాసులు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమ్మెలో చర్లపల్లి కోశాధికారి ఎం.ఎస్.రావు, కేఐఈయూ ప్రధాన కార్యదర్శి డి.కొండల్ రెడ్డి ఎపిరాక్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కె.ఎస్.మణికంఠ, టికెఐఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, కె.బాలరాజ్, గండూరి ఫుడ్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి,టి.రవీందర్ రెడ్డి, ఎన్నార్ టెక్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం.డి.పాషా, ఎస్ పి ఎం పవర్ టెలికామ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, టి.నరసింహా,

శివప్రా క్రేన్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షులు మునిస్వామి ,ఆశీష్ క్రేన్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆర్.శ్రీనివాస్, హైక్యూబ్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సంతోష్, 3డి ఫోమ్ కట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి బి.ఆదాం, ఐడిఎ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి జె.నరసమ్మవివిధ పరిశ్రమల యూనియన్ నాయకులు, కార్మికులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## కల్తీ కల్లు మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

బాధితులకు మెరుగైన చికిత్స అందించాలి
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

హైదరాబాద్ : కల్తీ కల్లు తాగి నలుగురు మృతి చెందడం అత్యంత బాధాకరమని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఒక ప్రకటనలో ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్ లోని హెచ్ఎంటీ కాలనీలో జరిగిన కల్తీ కల్లు ఘటనపై ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. కల్తీ కల్లు బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని కోరారు.

కల్తీ కల్లు ఘటనలు పునరావృతం ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ శాఖ మంత్రి ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. కల్తీ కల్లు పై చర్యల పేరుతో వృత్తినే నమ్ముకుని జీవిస్తున్న గీత కార్మికులను వేధింపులకు గురి చేయొద్దని విజ్ఞప్తి చేశారు.

R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
పోరు తెలంగాణ



## తహసీల్దార్ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించిన ఏఐటీయూసీ నాయకులు




**పోరు తెలంగాణ:(ప్రతినిధి-చాట్ల జితేంద్ర)**

నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల కేంద్రంలోని తెలంగాణ మధ్యాహ్న భోజన కార్మికుల ఒక్కరోజు సమ్మె కార్యక్రమాన్ని బుధవారం ఏఐటీయూసీ ఇచ్చిన పిలుపుమేరకు తాసిల్దార్ కార్యాలయం వద్ద సమ్మె నిర్వహించారు. అనంతరం తాసిల్దార్ కు మెమొరండం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన 29 చట్టాలను పునరుద్ధించాలని, కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికుల కనీస వేతనం 26,000 రూపాయలు పెంచాలని, కాంట్రాక్ట్ ఔట్ స్టోర్ విధానాన్ని రద్దు చేయాలని, కార్మికులకు కనీసం పెన్షన్ రూపాయలు 9000 పెంచుతూ అమలు చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులు మెనూ చార్జీలు 25 రూపాయలు ఒక విద్యార్థి పెంచి అమలు చేయాలని, జిల్లాకు రావలసిన ఐదు కోట్ల రూపాయలు చెల్లించాలని, సివిల్ సప్లై కార్పొరేషన్ ద్వారా సొంత గోదాములు నిర్మించాలని, పెట్రోల్,డీజిల్, వంట గ్యాస్ నిత్యవసర వస్తువులు ధరలు తగ్గించాలని,వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు భానుచందర్, బీ లత, మల్లేష్, అర్చన,రమ్య, భూలక్ష్మి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## కార్మిక సంఘాల దేశ వ్యాప్త సమ్మె లో భాగంగా సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



**రామచంద్రపురం జులై 9 (పోరు తెలంగాణ)**

సంగారెడ్డి జిల్లా రామచంద్రపురం లో సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక కార్యక్రమాలు పాల్పడుతూ ఉన్నాయి వారి వైఖరి వెంటనే మార్చుకోవాలని కనీస వేతన చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశ వ్యాప్త సార్వత్రిక సమ్మె లో భాగంగా ఒక రోజు కార్మిక సంఘాలన్నీ నిరసన చేపట్టాయన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన 4 లేబర్ కోడ్ చట్టాలను రద్దు చేయాలని, కనీస వేతన చట్టం రూ. 26 వేలు ప్రకటించాలని, ఆరోగ్య భీమా, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్ అవుట్ సోర్సింగ్ వర్కర్ల స్థానంలో ఫర్మినెంట్ ఉద్యోగులను నియమించాలని డిమాండ్ చేశారు.

## మంచిర్యాలలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా మంచిర్యాల ఎల్ఐసి సిబ్బంది ఏజెంట్లు ప్రైవేటీకరణ విధానాలు రద్దు చేయాలంటూ నిరసన ప్రదర్శన .



**పోరు తెలంగాణ మంచిర్యాల జిల్లా ప్రతినిధి :-**

ఎల్ఐసీ సంస్థలో వాటాల విక్రయం రద్దు చేయాలంటూ ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపివేయాలంటూ జీవిత బీమా సంస్థ మంచిర్యాల శాఖ ఉద్యోగులు బుధవారం రోజున సమ్మె చేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా.. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉద్యోగులు మంచిర్యాల ఎల్ఐసి ఆఫీసు ముందు నిరసన ప్రదర్శన చేపట్టారు. దేశప్రజల కష్టార్జితాన్ని విదేశీ కంపనీలకు అప్పజెప్పే రీతిలో విదేశీ పెట్టుబడులను అనుమతించడం ప్రజావ్యతిరేకమని వారు విమర్శించారు. స్వదేశీ మంత్రం జపించిన నాయకులు నేడు విదేశీ కంపనీలకు గులాములుగా వ్యవహరిస్తున్నారని వారు విమర్శించారు. పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మంచిర్యాల శాఖ అధ్యక్ష కార్యదర్శులు ఎ.తిరుపతి రెడ్డి, ఎం. రామదాసు, డివిజనల్ సంయుక్త కార్యదర్శి ఆర్. రాజేశం, రమేష్ బాబు, జి శ్రీనివాస్, చరణ్ కుమార్, గోపికృష్ణ, సోనీ, సమత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఏజెంట్ల సంఘం ఏఓఐ నాయకులు పి రాజబాబు రెడ్డి, లక్ష్మీనారాయణ, కుమారస్వామి, మహేష్ సమ్మె చేస్తున్న ఉద్యోగులకు సంఘీభావం ప్రకటించారు.

# సార్వత్రిక సమ్మె విజయవంతం.

**-పాల్వంచలో కార్మిక సంఘాల భారీ ర్యాలీ.**

**కొత్తగూడెం ఆర్ సి/పాల్వంచ, జులై 09(పోరు తెలంగాణ):**

స్థానిక పాల్వంచ పట్టణంలో కార్మిక సంఘాల పిలుపులో భాగంగా కార్మిక, రైతు వ్యతిరేక నల్ల చట్టాలను రద్దు చేయాలని. నాలుగు లేబర్ కోడ్ చట్టాల విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని. కార్మిక హక్కులను కాలరాసే దుర్మార్గపు చట్టాలను రద్దు చేయాలని కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.. బుధవారం పాల్వంచ పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ నుండి నటరాజ్ సెంటర్ ,శాస్త్రి బొమ్మ సెంటర్,రాజీవ్ గాంధీ మార్కెట్, బస్ స్టాండ్ సెంటర్ మీదుగా తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం డిమాండ్స్ తో కూడిన మెమోరాండాన్ని మండల తహసిల్దార్ కి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ, ఐఎన్ టియుసి, సిఐటియు, టియుసిఐ, ఐఎఫ్ టియు మరియు సిపిఐ, సిపిఎం, కాంగ్రెస్, సిపిఐ ఎంఎల్ పార్టీల రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాల నాయకులు ముత్యాల విశ్వనాథం బండి నాగేశ్వరరావు,




అడుసుమిల్లి సాయిబాబు, దొడ్డ రవికుమార్, ఎం జ్యోతి, తులసి రామ్, నూకల రంగారావు, బానోత్ బాలు నాయక్, ఎన్ భూషణం, షరీఫ్, కల్లూరి కిషోర్,వెంకటేశ్వర్లు. వీసంశెట్టి పూర్ణచందర్రావు, పద్మజ, అన్నారపు వెంకటేశ్వర్లు, ఇట్టి వెంకట్రావు, నరహరి నాగేశ్వరావు, శనిగారపు శ్రీనివాస్, నిమ్మల రాంబాబు, వేములపల్లి శ్రీనివాస్, జి వెంకన్న, కోరే కృష్ణ, జీ రవి,వి రవి,హమాలి వెంకన్న,ఎస్కే రెహమాన్, వై ప్రభావతి, శంకర్, కృష్ణ, సంజీవరావు, రామారావు, బి నాగేశ్వరావు, కే సత్య, వి సత్యవాణి, బి క్రాంతి,కే వెంకటేశ్వర్లు, పి వెంకట్రావు, రాందాస్, జి రమేష్, వి రమేష్,నీలం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్ తప్పుల సవరణకు గడువు పెంచి మండలాల వారీగా కేంద్రాలు ఏర్పాటు చేయాలి

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**-కలెక్టరేట్ లో ఆధార్ శిబిరాన్ని సందర్శించి అడిషనల్ కలెక్టర్ వేణుగోపాల్ ను కలిసి సమస్యలు వివరించిన కొత్వాల.**

**కొత్తగూడెం ఆర్ సి/పాల్వంచ, జులై 09(పోరు తెలంగాణ):**

ఆధార్ కార్డు లో ఉన్న తప్పుల సవరణకు గడువు పెంచాలని దరఖాస్తుదారులకు రవాణా ఇబ్బందులు కలగకుండా మండలాల వారీగా కేంద్రాలు ఏర్పాటు చేయాలని పాల్వంచ కో-ఆపరేటివ్ సొసైటీ అధ్యక్షులు, రాష్ట్ర మార్క్ ఫెడ్ తాజా మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ తాజా మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ఉన్నతాధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం పాల్వంచలోని కలెక్టర్ కార్యాలయంలో జరుగుతున్న ఆధార్ మెగా శిబిరాన్ని కొత్వాల సందర్శించారు. వందలాది మందిగా తరలివచ్చిన దరఖాస్తుదారులు పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ డి వేణుగోపాల్ ను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాల అమలు కొరకు, విద్యాభ్యాసానికి, బ్యాంకులో ఖాతాలు తెరిచేందుకు ఆధార్ తప్పనిసరి అని అన్నారు. శిబిరంలో దరఖాస్తుదారులు ఆధార్ కార్డు లోని తప్పుల సవరణ, అడ్రస్ పేరు మార్పిడి, తల్లిదండ్రుల పేర్లు జోడించడం, వంటి సదుపాయాలను శిబిరంలో ఏర్పాటు



చేశారని కొత్వాల అన్నారు.

**కొత్వాల వినతికి స్పందించిన అడిషనల్ కలెక్టర్(రెవిన్యూ)"**

ఊహించని విధంగా వందలాదిమంది ఆధార్ కార్డుల సవరణకు వచ్చేస్తున్నారని సుదూర ప్రాంతాల నుండి వ్యయ ప్రయాసలతో శిబిరానికి వచ్చారని వారికి ఎవరి మండలాలలో వారు దరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించాలని కొత్వాల అడిషనల్ కలెక్టర్ ను కోరారు, స్పందించిన అడిషనల్ కలెక్టర్ డి వేణుగోపాల్ మండలాల వారీగా శిబిరాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కొత్వాల తో పాటు పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కందుకూరి రాము, బిసి సంక్షేమ సంఘం నాయకులు కోదుమూరు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అవయవ దాత కు సంస్మరణ సభ

**-అభినందనలు తెలిపిన గ్రామ మాజీ సర్పంచ్ ఉప్పుల సంపత్**



**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి**

పది రోజుల క్రితం రెండు కిడ్నీలు,లివర్ మూడు అవయవాలు దానం చేసి ముగ్గురి ప్రాణాలను కాపాడిన కీ.శే.తుమ్మ రామకృష్ణ సంస్మరణ సభను ఓదెల మండలం గుంపులలో కుటుంబ సభ్యులు ఏర్పాటు చేశారు.ఇందులో సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారినేత పాల్గొని వచ్చిన బంధు మిత్రులకు అవయవ, శరీర,నేత్ర దానాలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా గుంపుల మాజీ సర్పంచ్ ఉప్పులసంపత్ పాల్గొని సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను భార్య రాజనిర్మల కూతురు ప్రవళిక, కుమారుడు ప్రణయ్ లకు అందజేసి అభినందనలు తెలిపారు. విషాదంలోను అవయవ దానం చేసి ముగ్గురికి పునర్జన్మను ప్రసాదించిన కుటుంబానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి , ,ప్రచార కార్యదర్శి వాసు ,గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారులు రమేష్ ఓదెల మండల అధ్యక్షులు డా.వేణు ప్రధాన కార్యదర్శి క్యాతంమల్లేశం మేర్గుసారంగం క్యాతం.వెంకటేశ్వర్లు డాక్టర్ ఇంపానపల్లి వెంకటేశ్వర్లు అభినందనలు ధన్యవాదాలు తెలిపారు .

## జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల బాల్కొండ ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమం

**పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్ )**

బాల్కొండ జిల్లా పరిషత్ పాఠశాల ఆవరణలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ మరియు ఉపాధ్యాయ బృందంతో అందరూ కలిసి ఈ వన మహోత్సవం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మాట్లాడుతూ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటాలి.. ఆ మొక్కను అమ్మను చూసుకున్నట్టు జాగ్రత్తగా చూసుకోవాలనీ మండల విద్యాశాఖ అధికారి బట్టు రాజేశ్వర్ అన్నారు. ఈ కార్యక్రమానికి ఆయన హిందీలో 'ఏక్ పేడ్ మా కే నామ్' అనే పేరు పెట్టారు. ప్రతి ఒక్క ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క విద్యార్థి ఒక తల్లులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు "నేను మా అమ్మ పేరుతో మొక్క నాటాను. ప్రతి ఒక్కరూ తమ తల్లులను గౌరవించేలా ఒక మొక్కను రక్షణ కల్పిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మండల విద్యాశాఖ అధికారి ఈ సందర్భంగా మాట్లాడుతూ 'ఏక్ పేడ్



మా కే నామ్'. మరి మీరు కూడా మీ అమ్మ పేరుతో ఒక మొక్కని నాటి, ఆ మొక్కను అమ్మని చూసుకున్నట్టు జాగ్రత్తగా కంటికి రెప్పలా కాపాడుకోవాలన్నారు, ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్ కుమార్ విద్యార్థుల యొక్క తల్లులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు,

## భద్రాచలం ఈవో పై దాడి చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలి.

**-విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షులు కాపర్తి వెంకటాచారి..**




**కొత్తగూడెం ఆర్ సి/పాల్వంచ, జులై 09(పోరు తెలంగాణ):**

భద్రాచలం దేవస్థానం ఈవో లాలుకోట రమాదేవి పై దాడిని తీవ్రంగా ఖండిస్తూ విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు కాపర్తి వెంకటాచారి ఆధ్వర్యంలో బుధవారం పాల్వంచ ప్రెస్ క్లబ్లో పాత్రికేయుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..భద్రాచలం దేవస్థానం భూముల పై తెలంగాణ హైకోర్టు ఉత్తర్వుల మేరకు మంగళవారం నాడు ఆలయ ఈవో రమాదేవి భూములను పర్యవేక్షిస్తుండగా పురుషోత్తం పట్నం గ్రామస్తులు ముక్కుమూడిగా దాడి చేయడానికి ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనకు పాల్పడిన వ్యక్తులను చట్టరీత్యా కఠినంగా శిక్షించాలని, ఆలయ భూములను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాపర్తి వెంకటాచారితో పాటు ఉపేంద్ర చారి పారిపర్తి వెంకటేశ్వర్లు మస్నా శ్రీనివాసరావు వాసుమల్ల సుందర్రావు దారా చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఈవో రమాదేవి పై దాడి దుర్మార్గం





**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి**

తెలంగాణ రాష్ట్రం లోని దేవాదాయశాఖలో నీతి నిజాయితీ గల ఎకైక అధికారిణి గా పేరు గడించిన విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ జాతి ముద్దు బిడ్డ భద్రాచలం కార్యనిర్వహణాధికారి లాలుకోట రమాదేవి తన ఉద్యోగ ధర్మం లో భాగంగా మన దక్షిణాది మిథిలా నగరం గా పేరు గాంచిన భద్రాచలం శ్రీ సీతా రామచంద్ర స్వామి దేవస్థానం భూముల విషయమై అల్లూరి జిల్లా లోని పురుషోత్తమ పట్నం లో పరిశీలనకై వెళ్ళిన క్రమంలో భూ ఆక్రమణ దారులు ఆమె పై చేసిన దాడిని తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మాతృ సంఘం పక్షాన ,తెలంగాణ రాష్ట్ర విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ మహిళా సంఘం పక్షాన ఖండిస్తూ రెండు రాష్ట్రాల ముఖ్యమంత్రులు తమ స్థాయిలో ఈ సమస్యను పరిష్కరించడానికి ముందుకు రావాలని కోరుతూ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ మాతృ సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కట్ట రాజా నందం, ప్రధాన కార్యదర్శి నాగుల మల్యాల కుమారస్వామి. కోశాధికారి నాగవల్లి శ్రీమన్నారాయణ. ఉపాధ్యక్షులు మడుపు అంజయ్య, ఓదెల మండల విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు దోషులపై వెంటనే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి**



పెద్దపల్లి జిల్లా జూలై 9 ఓదెల మండలం కొలనూరు గ్రామానికి చెందిన మాటేటి రాజేశం వయసు 46 సంవత్సరాలు అనే వ్యక్తి కి వివాహము అయ్యి విడాకులు కావడం వలన ఒంటరి తనముతో మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది. 8 జూలై మంగళవారం రోజున ఉదయం 9 గంటలకు ఇంటిలో ఎవరూ లేని సమయంలో తన సొంత ఇంటిలో పురుగుల మందు తాగగా కుటుంబ సభ్యులు గమనించి ఎంజీఎం వరంగల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని మృతుడి అన్న మాటేటి గణేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు చేస్తున్నామని పోత్కపల్లి ఎస్సై దికొండ రమేష్ తెలిపారు

R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
పోరు తెలంగాణ
డిజిటల్ తెలుగు దినపత్రిక



# భీమారంలో వన మహోత్సవ కార్యక్రమం.



పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి.

భీమారం మండల కేంద్రంలో వన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమారం ఫారెస్ట్ లో 500 మొక్కలు నాటారు. భీమారం స్పెషల్ ఆఫీసర్ కల్పన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని, నాటిన మొక్కలను కాపాడాలని అన్నారు. ప్రతి ఇంటి లో రెండు మొక్కలు నాటాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మధుసూదన్, ఎంపీఓ సతీష్ రెడ్డి, ఏపీవో జీనత్, ఈసీ శ్రీనివాస్ రెడ్డి, సాంకేతిక సహాయకులు, పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణకు యూరియా కేటాయింపులు తగ్గించడంతో తీవ్ర అన్యాయం!

-పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ.

పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కే సదానందం :-

తెలంగాణకు అవసరమైన యూరియా మొత్తాన్ని కేటాయించకుండా, రాజకీయ ప్రేరణలతో ఇతర రాష్ట్రాలకు మళ్లించడం అన్యాయమని మండిపడ్డారు. ప్రతిపక్ష పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు కోత విధిస్తూ, బీజేపీ పాలిత రాష్ట్రాలకు మళ్లించి సరఫరా చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో తెలంగాణకు కేటాయించిన యూరియా: గతేడాది: 60,000 టన్నులు ఈ సంవత్సరం: కేవలం 30,000టన్నులు 45% తగ్గింపు

పెద్దపల్లి జిల్లాలోని ఆర్ఎఫ్‌సీఎల్ ఉత్పత్తి చేసిన యూరియా కూడా తెలంగాణకు ఇవ్వకుండా ఇతర రాష్ట్రాలకు తరలించడాన్ని ఖండించారు.

**మూడు ప్రధాన డిమాండ్లు:**

1. గతేడాది స్థాయిలో యూరియా కేటాయింపులను వెంటనే పునరుద్ధరించాలి
2. ఆర్ఎఫ్‌సీఎల్‌లో తయారైన యూరియాను మొదట తెలంగాణకే కేటాయించాలి
3. రాజకీయ ప్రేరణలకంటే రైతుల అవసరాలకు ప్రాధాన్యత ఇవ్వాలి
4. రైతులు క్షోభకు గురికాకూడదు!

తెలంగాణ రైతులకు న్యాయం జరగాలి!

# 108 అంబులెన్స్‌లో ప్రసవం - తల్లి బిడ్డ క్షేమం.



పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి.

108 అంబులెన్స్‌లో మహిళ ప్రసవించి మగ బిడ్డకు జన్మనిచ్చింది. వివరాల్లోకి వెళితే కోటపల్లి మండలం, లక్ష్మీపూర్ గ్రామానికి చెందిన గర్భిణి బొగుట శ్రీలత కు పురిటి నొప్పులు రాగా తక్షణమే కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు.భీమారం నుండి అంబులెన్స్ అక్కడికి చేరుకుని ఆమెను ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలోనే ప్రసవం ప్రారంభం కాగా ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ఎన్ . రాకేష్, సిబ్బంది తమ సేవలను అందించగా మగ బిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లి మరియు శిశువు ఇద్దరిని మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా గర్భిణి భర్త అశోక్, కుటుంబ సభ్యులు ఈఎంటి రాకేష్, పైలట్ ముజామిల్ , సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేశారు.

## బి అర్ యస్ పార్టీ లోకి చేరిన పలువురు బీజేపీ నాయకులు



పోరు తెలంగాణ :(ప్రతినిధి- చాట్ల జితేంద్ర)

వేల్పూర్ మండల కేంద్రంలోని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి సమక్షంలో బుధవారం బాల్కొండ బీజేపీ మండల పార్టీ మాజీ అధ్యక్షులు,బాల్కొండ బీజేపీ %్గుజ% కంటెస్టెంట్ కట్టెల శ్రీనివాస్ గౌడ్ మరియు ఎక్కల దేవి సురేష్ తదితరులు %దీ=ూ% పార్టీలో చేరారు. వేల్పూర్ లోని ఎమ్మెల్యే నివాసంలో ప్రశాంత్ రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు

# జిల్లా పంచాయతీ అధికారి సమీక్షా సమావేశం.



పోరు తెలంగాణ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి.

మంచిర్యాల జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వర రావు అధ్యక్షతన జిల్లాలోని డివిజనల్ పంచాయతీ అధికారులు , మండల పంచాయతీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో లే-అవుట్ అనుమతులు, గృహ నిర్మాణ అనుమతులు, మ్యుటేషన్, ట్రేడ్ లైసెన్స్ కు సంబంధించిన దరఖాస్తుల పరిష్కారం, ప్లాంటేషన్, గ్రామ పంచాయతీల తనిఖీలు, కార్బన్ క్రెడిట్ ప్రోగ్రాం, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ప్లాన్ మరియు పంచాయతీ కార్యదర్శుల అటెండెన్స్, డి ఎస్ ఆర్ గురించి సమీక్షించారు. ఈ సమావేశంలో డివిజనల్ పంచాయతీ అధికారులు మరియు అన్ని మండలాల పంచాయతీ అధికారులు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల ఆధ్వర్యంలో వనమహోత్సవం



కొత్తగూడెం జులై 9 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గంలోని తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో బుధవారం వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీ పొదెం వీరయ్య ముఖ్య అతిథిగా హాజరై, కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సెల్, ఎస్టీ సెల్, ఓబీసీ సెల్, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, పీసీసీ డెలిగేట్లు, అన్ని అనుబంధ సంఘాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అధికార యంత్రాంగం నుంచి జిల్లా అటవీ శాఖ అధికారులు, కొత్తగూడెం – పాల్వంచ డివిజనల్ మేనేజర్లు, అటవీ అభివృద్ధి కార్పొరేషన్ మరియు సంబంధిత శాఖల అధికారులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.


# జిల్లాలో బంద్ సక్సెస్




కొత్తగూడెం జూలై 9 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాస్

కొత్తగూడెం పాల్వంచ బూర్గంపాడు అశ్వాపురం మణుగూరు భద్రాచలం అనేక మండలాల్లో వామపక్షాలు ఇచ్చిన పిలుపుమేరకు ర్యాలీ ప్రదర్శన నిర్వహించి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేక చట్టాలు వెంటనే రద్దు పరచాలని వామపక్షాలు పెద్ద ఎత్తున కార్యక్రమం చేపట్టారు వివిధ ప్రాంతాల్లో అంగనవాడి టీచర్స్ ఐ టి సి పి ఎస్ పి డి మణుగూరు సింగరేణి కార్మికులు అశ్వాపురం హెవీ వాటర్ కర్మాగారంలో నల్ల బ్యాడ్జి ధరించి ఉద్యోగస్తులు హాజరయ్యారు ఈ సందర్భంగా అనేక ప్రాంతాల్లో కార్మిక చట్టాలు వెంటనే రద్దు పరచాలని నినాదాలు ఇస్తూ కేంద్ర ప్రభుత్వ వైఖరి నశించాలని పెద్ద ఎత్తున సిపిఎం సిపిఐ న్యూ డెమోక్రసీ మాస్ లైన్ సిఐటియు ఏఐటీయూస సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ నాయకులు పాల్గొని జయప్రదం చేశారు

# మంత్రి "సీతక్క" ని మర్యాదపూర్వకంగా కలిసిన బూర్గంపహాడ్ కాంగ్రెస్ శ్రేణులు.



బూర్గంపాడు జులై 9 పోరు తెలంగాణ జిల్లా ప్రతినిధి కూరపాటి దాస్

రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మరియు స్త్రీ శిశుసంక్షేమ శాఖామంత్రి " సీతక్క" ని బుధవారం నాడు ములుగు క్యాంపు కార్యాలయం వేదికగా మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి ఆత్మీయ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు సీనియర్ కాంగ్రెస్ నాయకులు భద్రాద్రి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ "శ్రీ భజన సతీష్ కుమార్" స్థానిక బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# హక్కులను హరించివేస్తున్న కేంద్రం

-'మోడీ సర్కార్'పై తిరగబడాలి

-విపక్షాల జిల్లా నేతలు ఎస్ కె సాబీర్ పాషా, మచ్చ వెంకటేశ్వర్లు

-కొత్తగూడెంలో భారీ ర్యాలీ..విజయవంతమైన సార్వత్రిక సమ్మె



కొత్తగూడెం : జూలై 9 పోరు తెలంగాణ.జిల్లా ప్రతినిధి కూరపాటి దాసు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షక, ప్రజా హక్కులను కాలరాస్తూ పాలనా సాగిస్తోందని, కేంద్రం తీసుకుంటున్న నిర్ణయాలు, చట్టాలు అన్నివర్గాలకు గుదిబండగా మారుతున్నాయని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సీపీఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, మాస్ లైన్ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం, న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వరరావు అన్నారు. కేంద్రప్రభుత్వ కార్మిక, ప్రజా వ్యతిరేఖ విధానాలు, కార్మికచట్టాల సవరణ, ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు, అసోసియేషన్లు, ఫెడరేషన్ల ఇచ్చిన పిలుపులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేటీ రంగ సంస్థల కార్మికులు, ఉద్యోగులు బుధవారం స్వచ్ఛందంగా సార్వత్రిక సమ్మెలో పాల్గొన్నారు. సమ్మె సందర్భంగా పట్టణంలోని ఓల్డ్ డిపో సెంటర్ నుంచి బస్టాండ్ సెంటర్ అమరవీరుల స్థూపం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడారు. ఐదు దశాబ్దాల క్రితం పోరాటాలు, ప్రాణ త్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం యాజమాన్యాలకు, కార్పొరేట్లకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడులుగా మార్చివేసిందని, కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో కార్మికులు పనిగంటలు పరిమితి హక్కు, సంఘం ఏర్పాటు చేసుకునే హక్కు, కనీసవేతనాలు కోల్పోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ఎనిమిది గంటల పనివిధానాన్ని రద్దు చేసి శ్రమ దోపిడీకి కేంద్రం తెరలేపిందని విమర్శించారు. ఉపాధి హామీ పథకం ద్వారా 200 రోజులు పని కల్పించి, రూ.600కూలి చెల్లించాలని విపక్షాలు డిమాండ్ చేస్తుంటే కేంద్రం ఈ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తోందన్నారు. రైతాంగా వ్యతిరేఖ చట్టాలకు వ్యతిరేకంగా ఢిల్లీ కేంద్రంగా జరిగిన సుదీర్ఘ ఉద్యమం సందర్భంగా స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని హామీ ఇచ్చిన కేంద్రం ఆ హామీలను అమలుచేయకుండా దేశ రైతాంగాన్ని మోసం చేసిందని ఆరోపించారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా కార్పొరేట్ కంపెనీలకు కట్టబెడుతూ కార్మికులు, ఉద్యోగులకు ఉపాధి లేకుండా చేస్తోందని, ప్రజలకు చెందాల్సిన సహజ వనరులను పెట్టువాడిదారీ వర్గాలకు కట్టబెడుతోందని విమర్శించారు. కేంద్రం తీరుకు నిరసనగా జరిగిన సమ్మె విజయవంతమైందని, ఈ సమ్మె కేంద్రానికి గుణపాఠం కానుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ, ఏఐటీయూసీ నాయకులు నరాటి ప్రసాద్, చంద్ర నరేంద్రకుమార్, కంచర్ల జమలయ్య, వంగ వెంకట్, వాసిరెడ్డి మురళి, భూక్యా శ్రీనివాస్, రమణమూర్తి, సిపిఎం, సిఐటియు నాయకులు ఏజే రమేష్, మధు, భూక్యా రమేష్, లిక్కి బాలరాజు, న్యూ డిమోక్రసీ, మాస్ లైన్, ఇఫ్టూ, టియుసిఐ నాయకులు సంజీవ్, మల్లికార్జున్, సారంగపాణి, సురేందర్, యాకుబ్ శావలి, కెచ్చెల రంగయ్య, కందగట్ల సురేందర్, ఏఐటీయూసీ నాయకులు గౌనె మని, విజయలక్ష్మి, అమర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటిన పోదెం వీరయ్య



కొత్తగూడెం ఆర్ సి/ లక్ష్మీదేవి పల్లి , జులై 09(పోరు తెలంగాణ): భద్రాద్రి

కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోగల ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు మొక్కలు నాటిన తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోదెం వీరయ్య. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న, పాల్వంచ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల రంగారావు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గడిపల్లి కవిత, పట్టణ కాంగ్రెస్ నాయకులు రాము నాయక్, కొమరాజు విజయ్, షేక్ చాంద్,బాలు, జల్లారపు నాగేశ్వరరావు,లింగ్యా నాయక్,అబ్దుల్లా,పాల్వంచ యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ సోమిశెట్టి భార్గవ్ సాయి, పాల్వంచ మండల కాంగ్రెస్ నాయకులు జమ్ముల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణంలో మొక్కలు నాటిన పోదెం వీరయ్య





కొత్తగూడెం ఆర్ సి/ లక్ష్మీదేవి పల్లి , జులై 09(పోరు తెలంగాణ): భద్రాద్రి

కొత్తగూడెం జిల్లా, లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోగల ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ కార్యాలయ ఆవరణలో వన మహోత్సవం 2025 కార్యక్రమంలో భాగంగా బుధవారం నాడు మొక్కలు నాటిన తెలంగాణ ఫారెస్ట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పోదెం వీరయ్య. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవీ ప్రసన్న, పాల్వంచ టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల రంగారావు,మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గడిపల్లి కవిత, పట్టణ కాంగ్రెస్ నాయకులు రాము నాయక్, కొమరాజు విజయ్, షేక్ చాంద్,బాలు, జల్లారపు నాగేశ్వరరావు,లింగ్యా నాయక్,అబ్దుల్లా,పాల్వంచ యూత్ కాంగ్రెస్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ సోమిశెట్టి భార్గవ్ సాయి, పాల్వంచ మండల కాంగ్రెస్ నాయకులు జమ్ముల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం ప్రారంభం



పోరు తెలంగాణ ప్రతినిధి బాల్కొండ (భూమేశ్వర్)

బాల్కొండ మండల పరిధిలోని కిసాన్ నగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని బుధవారం మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ నూతన భవనాన్ని 20 లక్షల నిధులచే మాజీ మంత్రి ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి 2023 ఆగస్టు 16 న శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు బద్దం ప్రవీణ్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షుడు శరత్,తాజా మాజీ ఎంపీ టీ సీ రామ్ రాజ్ గౌడ్, సీనియర్ నాయకులు మానేటి నాగభూషణ్,దాసరి వెంకటేష్ ,రహిమొద్దీన్,గ్రామ పంచాయతీ కార్యదర్శి రేణుక , జూనియర్ అసిస్టెంట్ భూమారెడ్డి, కారొబార్ గణేష్,గ్రామ ప్రజలు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు,

# గాంధీ భవన్‌లో ఉమ్మడి అదిలాబాద్ జిల్లా నాయకుల సమావేశం.



పోరు తెలంగాణ పెద్దపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ కే సదానందం

హైదరాబాద్ గాంధీ భవన్‌లో ఇవాళ ఉమ్మడి అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కార్మిక, ఉపాధి, పరిశ్రమలు, భూగర్భ గనుల శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి , అనీల్ కుమార్ యాదవ్ ఎంపీ ,జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, పార్లమెంటరీ నియోజకవర్గ నాయకులు, అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్లు, సీనియర్ నేతలు, యువజన నాయకులు పాల్గొన్నారు. సమావేశంలో జిల్లా స్థాయిలో పార్టీ బలోపేతం, సమీకరణాలు, విభిన్న సామాజిక వర్గాల చేర్పు, తాజా రాజకీయ పరిణామాలపై చర్చ జరగింది. స్థానిక సమస్యలు, కార్యకర్తల అభిప్రాయాలు, రాబోయే రాజకీయ కార్యాచరణపై దృష్టి సారించారు. జిల్లాలోని పార్టీ నిర్మాణాన్ని మరింత బలంగా తీర్చిదిద్దేందుకు నియోజకవర్గ స్థాయిలో సమన్వయంతో పని చేయాలని ఈ సమావేశంలో నేతలు సూచించారు. మంత్రి కార్యాలయం / గాంధీ భవన్ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ.

R.N.I. No. TEL TEL/2014/57720
PORU TELANGANA Telugu Daily
పోరు తెలంగాణ
గురువారం 10 జూలై 2025

# టెన్త్ చదివే విద్యార్థులకు సైకిళ్ళ ప్రధానం






**కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలోకేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ టెన్త్ చదివే విద్యార్థులకు సైకిళ్లను పంపిణీ చేసే కార్యక్రమానికి హాజరయ్యారు. మొత్తం 20 వేల సైకిళ్లను స్వయంగా కొనుగోలు చేసిన బండి సంజయ్ వాటిని దశల వారీగా పంపణీ చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తొలుత కరీంనగర్ టౌన్ లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న విద్యార్థులందరికీ సైకిళ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి బండి సంజయ్ తోపాటు టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య, జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం, అదనపు కలెక్టర్ అశ్వినీ, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ, మాజీ మేయర్లు, డి.శంకర్, సునీల్ రావు, మాజీ డిప్యూటీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, ఆర్డీవో, డీఈవోతోపాటు పలువురు అధికారులు హాజరయ్యారు.**

పోరుతెలంగాణ న్యూస్ జూలై 10, కరీంనగర్, ప్రతినిధి

కరీంనగర్: ఈ సందర్భంగా బండి సంజయ్ ఏమన్నారంటే.... ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ సమాజానికి సేవ చేయాలనే మాలో ఎప్పటికప్పుడు స్ఫూర్తినింపిన నాయకుడు ప్రియతమ ప్రధాని నరేంద్రమోదీ. వారి బాటలో నడుస్తూ మాకు చేతనైనంత సాయం చేస్తున్నాం. ఈ సైకిళ్ల పంపిణీ ఆలోచన ఇచ్చిందే జిల్లా కలెక్టర్. బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో బాలికలకు సైకిళ్లు ఇస్తే బాగుంటుందని కలెక్టర్ ప్రతిపాదించారు. ఆ ఆలోచనతోనే ఈరోజు టెన్త్ విద్యార్థినీ, విద్యార్థులందరికీ సైకిళ్లు పంపిణీ చేస్తున్నం. ఇవి ప్రభుత్వ నిధులు కావు. అట్లని నేను కోట్లు ఖర్చు పెట్టేంత సంపన్నుడిని కాదు. మా దగ్గరకు వచ్చిన కొందరు కార్పొరేట్ కంపెనీల యాజమానులను మీరు సంపాదించిన సొమ్ములో కొంత సీఎస్సార్ ఫండ్ కింద ఇవ్వాలని కోరితే వారు సానుకూలంగా స్పందించి ఆ నిధులు అందిస్తే వాటితో సైకిళ్లను కొని మీకు పంపిణీ చేస్తున్నా.

నేను కూడా చిన్నప్పటి నుండి మీలాగే పేదరికంలో పెరిగిన. ఇక్కడే కాపువాడలో పుట్టి పెరిగిన. తినడానికి ఇబ్బంది పడ్డ. మా తల్లిదండ్రులు మమ్ముల్ని ఎంతో కష్టపడి చదివించారు. మీలాగే అనేక కష్టాలు పడ్డ. మీ అమ్మనాన్నల్లాగే మా అమ్మనాన్న కూడా వంట చేయడానికి, చదివించడానికి నానా కష్టాలు పడ్డవాళ్లే. కష్టపడి ఈ స్థాయికి వచ్చిన. కష్టాలు తెలిసిన వ్యక్తిని కాబట్టే మీరు పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. జిల్లా కలెక్టర్ ఈ విషయంలో రోల్ మోడల్. ఒడిశా నుండి వచ్చి కష్టపడి పనిచేస్తూ మీ అందరికీ స్ఫూర్తిగా ఉన్నారు. పోలీస్ కమిషనర్ బీహార్ నుండి ఇక్కడికి వచ్చారు. ఆయన తండ్రి మిలటరీలో పనిచేశారు. క్రమశిక్షణతో ఎదిగి వచ్చారు. వీళ్లే కాదు... మహాత్మాగాంధీ, అంబేద్కర్, మోదీ కూడా పేదరికం నుండి ఎదిగిన వాళ్లే. ముఖ్యంగా అంబేద్కర్ ఎన్ని కష్టాలు అనుభవించారో, అంటరానితనాన్ని ఎదుర్కొన్నారే మాటల్లో చెప్పలేం. ఇప్పుడు మీ కష్టాలను తీర్చడానికి మోదీ ఉన్నాడు. మా హయాంలో ఆదుకునే వాళ్లే లేరు.

మోదీ ప్రభుత్వం విద్యా రంగానికి ఎనలేని ప్రాధాన్యమిస్తోంది. యూపీఏ హయాంలో (2014 15 బడ్జెట్‌లో) విద్యా రంగానికి కేంద్రం 68 వేల 728హొకోట్లు మాత్రమే కేటాయిస్తే... ఈ ఒక్క ఏడాదే(2025 26) 1 లక్షా 28 వేల 650హొకోట్ల రూపాయలు కేటాయించింది. అంటే యూపీఏతో పోలిస్తే విద్యా రంగానికి నిధుల కేటాయింపు రెట్టింపు పెరిగింది. ఈ 11 సంవత్సరాల్లో ఒక్క విద్యా రంగానికే దాదాపు 8హొలక్షల కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేశామంటే విద్యా రంగంపై మోదీ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏమిటో అర్ధం చేసుకోవచ్చు. అయితే...ఇన్ని నిధులు ఖర్చు చేస్తున్నా విద్య అనేది 1976 వరకు రాష్ట్ర ప్రభుత్వాల నిధుల విషయానికొస్తే రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్రం కూడా నిధులు కేటాయిస్తుంది. అయితే పాఠశాలలను నడిపే బాధ్యతను, స్థానిక భాషలో పాఠ్యాంశాలు బోధించే అంశాలను అమలు చేయాల్సింది మాత్రం రాష్ట్ర ప్రభుత్వమే. ఎందుకంటే కేంద్ర, రాష్ట్రాల సమన్వయంతో విద్యా రంగం ముందుకు సాగుతుందనే నమ్మకంతోనే ఈ జాతీయ విద్యా విధానాన్ని మోదీ ప్రభుత్వం తీసుకొచ్చింది.

మీకందిస్తున్న సైకిళ్లు మోదీ గిఫ్ట్. అతి త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు అతి త్వరలో "మోదీ కిట్స్"ను అందజేయబోతున్నాం. ఎన్ని వేల మంది ఉన్నా, ఎన్ని లక్ష ల మంది ఉన్నా వాళ్లందరికీ మోదీ కిట్స్ ను అందిస్తా. మీ తల్లిదండ్రులు ఎంతో పేదరికంలో ఉంటూ మిమ్ముల్ని కష్టపడి చదివిస్తున్నారు. భవిష్యత్తులు ఉన్నత స్థానంలోకి రావాలని కలలు కంటున్నారు. దీనిని ద్రుష్టిలో ఉంచుకుని తలదించుకుని చదవాలి... బాగా చదివి తల ఎత్తుకు తిరిగేలా బతకాలి. మిమ్ముల్ని చదివించేందుకు మీ తల్లిదండ్రులు పడుతున్న బాధలను గుర్తు చేసుకుంటూ బాగా చదవాలి. ఎందుకంటే ప్రజా సంగ్రామ యాత్ర చేస్తున్నప్పుడు ప్రజలు పడుతున్న బాధలను కళ్లారా చూసిన.

నామీద ఇంత అభిమానం కురిపిస్తున్న పిల్లల రుణం ఏ విధంగా తీర్చుకోవాలని నిరంతరం ఆలోచిస్తున్నా. మనస్ఫూర్తిగా నాకు చేతనైనంతా ఈ సమాజానికి, పిల్లలకు సేవ చేస్తున్నా. అందులో భాగంగానే ఈ సైకిళ్లను పంపిణీ చేస్తున్నా. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేస్తూ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి చేస్తా... నేను ఎంపీగా ఉన్నంత కాలం ప్రతి ఏటా టెన్త్ చదివే విద్యార్థులందరికీ సైకిళ్లను అందజేస్తా. మోదీ కిట్స్ కూడా అందజేస్తా. ఇది నా హామీ. సైకిల్ తీసుకున్న వాళ్లంతా నెల రోజుల తరువాత ఆ సైకిల్ ను పూర్తిగా ఫిట్ చేయించుకోవాలి. మీ భవిష్యత్తుకు సైకిల్ ను వాడుకోండి. ఆయురోగ్యాలంతో నిండు నూరేళ్లు వర్ధిల్లుతూ మిమ్ముల్ని కన్న తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని అమ్మవారిని ప్రార్ధిస్తున్నా...

**టీచర్ ఎమ్మెల్సీ మల్క కొమరయ్య...!**

బండి సంజయ్ సైకిళ్ల పంపిణీ కార్యక్రమం మా అందరికీ ఆదర్శం. ఇతర ప్రజా ప్రతినిధులు కూడా స్ఫూర్తిగా తీసుకుని దేశవ్యాప్తంగా విద్యార్థులకు సైకిళ్లను పంపీణీ చయాలనే ఆలోచనను తీసుకొచ్చారు. పేదరికం నుండి వచ్చిన మోదీ చాయ్ అమ్ముతూ ప్రధానిగా ఎదిగారు. బండి సంజయ్ కూడా సామాన్య కుంటుంబం నుండి వచ్చి కేంద్ర మంత్రి అయ్యారు. నేను కూడా పేద కుటుంబం నుండి వచ్చి ఈ స్థాయికి ఎదిగాను. మాత్రుభాషలో చదువుకున్నా ఇబ్బంది లేదు. ఇంగ్లీష్ ఎప్పుడైనా నేర్చుకోవచ్చు. సిన్సియర్ గా చదువుకుంటే అనుకున్న లక్ష్యాన్ని నెరవేర్చుకోవచ్చనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.

**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి....!**

ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థినీ, విద్యార్థులందరికీ 20 వేల సైకిళ్లను ఇవ్వడం గొప్ప విషయం. ఈ క్రెడిట్ అంతా కేంద్ర మంత్రిదే. పిల్లలకు మొదటి ఆస్తి సైకిల్. నాకు కూడా చిన్నప్పుడు సైకిలే నా ఆస్తి. ఆటోలు, బైకులు, కార్లపై స్కూల్ కు వెళ్లి ట్రాఫిక్ కు కారణం కంటే సైకిల్ పై స్కూల్ వెళ్లడమే మంచిది. దీనివల్ల ఎవరిపై ఆధారపడకుండా సమయానికి స్కూల్ కు వెళ్లి వచ్చే అవకాశముంది. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు సైకిల్ అలవాటు చేయాలి. తద్వారా ఫిజికల్ ఫిట్ నెస్ కూడా ఉంటుందనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఒక్క మాటలో చెప్పాలంటే సెల్ఫ్ కాన్ఫిడెన్స్ కు ప్రతీక సైకిల్. మీ అంతా బాగా చదివి టెన్త్ క్లాస్ ఫలితాల్లో అగ్రగామిగా నిలవాలి. అట్లాగే భవిష్యత్తులో బాగా చదువుకుని గొప్ప వాళ్లు కావాలని, సమాజంలో మంచి వ్యక్తులుగా రాణించాలని కోరుతున్నా...

**కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం...!**

ఇది చాలా గ్రాండ్ ప్రోగ్రాం. భేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో కేంద్ర మంత్రి ప్రతిపాదన చేశారు. ఇంత తొందరగా కార్యరూపం దాల్చేలా చేయడం చాలా గొప్ప విషయం. మనస్ఫూర్తిగా కేంద్ర మంత్రికి అభినందనలు చెబుతున్నా. నాకు సైకిల్ చాలా ఇష్టం. నా ఇంటర్వ్యూలో కూడా ఈ అంశంపై మాట్లాడిన. సైకిల్ పై జాగ్రత్తగా వెళ్లాలి. లేకుంటే ప్రమాదాలు జరిగే ప్రమాదముంది.

**మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్....!**

ప్రభుత్వ పాఠశాలల్లో టెన్త్ చదివే విద్యార్థులకు సైకిల్ ఇవ్వాలనే ఆలోచనను కేంద్ర మంత్రి బండి సంజయ్ తొలుత మాతో పంచుకున్నారు. ఒక చిన్న ఆలోచన ఇంత పెద్ద కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం చాలా గొప్ప విషయం. అది కేంద్ర మంత్రికే చెల్లింది. టెన్త్ విద్యార్థులకు స్పెషల్ క్లాసులుంటాయనే ఉద్దేశంతో వారికి ఆర్ధిక భారం కాకుండా ఉండేలా ఉచితంగా సైకిళ్లను పంపిణీ చేయడం చాలా గొప్ప విషయం. ఇందులో భాగస్వాములం కావడం చాలా ఆనందంగా ఉంది.

**అదనపు కలెక్టర్ అశ్వినీ...!**

సైకిళ్లను అందజేయడం వల్ల పిల్లలకు సమయం ఆదా అవుతుంది. తల్లిదండ్రులకు రవాణా ఖర్చుల భారం తగ్గుతుంది. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఎప్పటికీ కేంద్ర మంత్రికి రుణపడి ఉంటారు.

# ఉద్యాన, వాణిజ్య పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి

**-కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్, జిల్లా ప్రత్యేక అధికారి అజ్మీర ప్రేమ్ సింగ్**

పోరు తెలంగాణ న్యూస్ ప్రతినిధి// మంచిర్యాల జూలై 9, 2025:

జిల్లాలో ఉద్యాన, వాణిజ్య పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్, జిల్లా ప్రత్యేక అధికారి అజ్మీర ప్రేమ్ సింగ్ అన్నారు. బుధవారం జిల్లా ఉద్యానవన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి కె. అనిత, ఇతర అధికారులతో కలిసి జిల్లాలోని చెన్నూర్ మండలం ఎల్లక్కపేట గ్రామంలోని టస్సార్ ఫామ్,, బేసిక్ సీడ్ మల్టిప్లికేషన్ అండ్ ట్రైనింగ్ సెంటర్, చెన్నూర్ మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆయిల్ ఫామ్ గెలల సేకరణ కేంద్రం, భీమారం మండల కేంద్రంలోని మ్యాట్రిక్స్ ఆయిల్ ఫాం నర్సరీ లను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్ మాట్లాడుతూ ఉద్యాన, వాణిజ్య పంటలను సాగు చేసేలా, సాగు విధివిధానాలపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం రైతుల కొరకు అందించే పథకాలను రైతులు పూర్తి స్థాయిలో వినియోగించుకునే విధంగా వివరాలు తెలియచేయాలని, నాణ్యత గల ఆయిల్ ఫామ్ మొక్కలను రైతులకు అందించాలని తెలిపారు. ఆయిల్ ఫామ్ పంట సాగు రైతులకు ఎంతో లాభదాయకమని, జిల్లాలో సాగు విస్తీర్ణాన్ని పెంపొందించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. నస్పూర్ మండలం సీతారాంపల్లి గ్రామంలో సోమిశెట్టి రామయ్య అనే రైతు తనకు ఉన్న భూమిలో మల్చింగ్ పద్ధతిలో సాగు చేస్తున్న డ్రాగన్ ఫ్రూట్, సొరకాయ, టమాటో ఇతర కూరగాయల రకాల సాగు, ఆయిల్ ఫామ్ సాగును పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు తాను సాగు చేస్తున్న



పంటల వివరాలు అధికారులకు తెలియజేశారు. కూరగాయల సాగుకు 50 శాతం రాయితీ, శాశ్వత పందిరి, మల్చింగ్ సాగుకు 50 శాతం రాయితీ, బిందు సేద్యం పరికరాలపై 90 రాయితీ లభించిందని, తన పంట సాగుకు ఎంతో ఉపయోగపడిందని తెలిపారు.హొ అనంతరం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ ఆఫ్ హార్టికల్చర్ మాట్లాడుతూ అధికారులు సమన్వయంతో పనిచేసి జిల్లాలో ఉద్యాన, వాణిజ్య పంటల సాగు విస్తీర్ణాన్ని పెంపొందించాలని తెలిపారు. ఉద్యాన శాఖ పథకాల లక్ష్యాలను పూర్తిగా సాధించాలని, పంట సాగులో రైతులకు అవసరమైన మెలకువలను అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమాలలో పట్టు పరిశ్రమ అధికారి పార్వతి, అధికారులు రావుల తిరుపతి, అరుణ్, సహజ, కళ్యాణి, అర్చన, శాస్త్రవేత్త కిరణ్ కుమార్, మ్యాట్రిక్స్ సంస్థ ప్రతినిధి, బిందు సేద్యం కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఓదెల మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా

**ఓదెల రెవెన్యూ ఇన్స్పెక్టర్ మహేష్ కి వినతి పత్రం అందించారు**

పోరు తెలంగాణ ఓదెల ప్రతినిధి రవీంద్ర చారి



కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని 29 కార్మిక చట్టాలను పునర్ధరించాలని, కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించడానికి, కార్మికులకు నష్టం చేసి, పెట్టుబడిదారులకు, యాజమాన్యాలకు లాభం చేసే 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ నిలిపి వేయాలని, కార్మికులందరికి కనీస వేతనం నెలకు 26 వేలు నిర్ణయించి ఇవ్వాలని తదితర డిమాండ్స్ కేంద్ర, రాష్ట్ర కార్మిక, ఉద్యోగ సంఘాలు 2025 జూలై 9న దేశవ్యాప్త సమ్మె పిలుపునిచ్చాయి అందులో భాగంగా బుధవారం మండలంలోని వివిధ రంగాల

కార్మికులం ఈ క్రింది డిమాండ్స్ పై సమ్మెలో పాల్గొన్నాము. కావున ఈ క్రింది సమస్యలు ప్రభుత్వానికి నివేదించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

డిమాండ్లు: 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలి, 29 పాత కార్మిక చట్టాలను పునఃపరిశీలించాలి. 2. కనీస వేతనం నెలకు 26 వేలుగా నిర్ణయించి ఇవ్వాలి. 3. రాష్ట్ర ప్రభుత్వం 8 నుండి 10 గం?ల పనిగంటలు పెంచుతూ జారీ చేసిన 282 జి.ఓ. ను రద్దు చేయాలి. 4.గ్రామపంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి. మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేయాలి 5.ఆశ కార్యకర్తలకు ఫిక్స్డ్ వేతనం ఇవ్వాలి, పని భారం తగ్గించాలి. 6.అంగన్వాడి టీచర్లను, ఆయాలను కార్మికుల చట్టాల పరిధిలో తేవాలి.7. మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి. 8. సింగరేణి, ఎన్టీపీసీ, ఎల్ఐసి, రైల్వే, బ్యాంకులు తదితర ప్రభుత్వరంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలి.

# మంచిర్యాల జిల్లాలో ముగ్గురు సీఐల బదిలీ...

మంచిర్యాల జిల్లాలో ముగ్గురు సీఐలను బదిలీ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ ఎన్.దేవయ్యను తాండూరు సర్కిల్కు బదిలీ చేశారు. ప్రస్తుతం తాండూరు సీఐగా విధులు నిర్వహిస్తున్న కన్నం కుమారస్వామికి ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మధిర సర్కిల్ కేటాయించారు. బెల్లంపల్లి రూరల్ సీఐ గా పనిచేస్తున్న అఫ్జలుద్దీనను మల్టీజోన్ వన్1లో రిపోర్ట్ చేయాలని ఆదేశించారు.

Published, Editor, Owned by : KONDA PRAVEEN KUMAR, Printed at Vasu Offset Printers, Gangareddy Road, Town & Mdl, District Mancherial 504208 (T.S.) Published at H.No. 5-126, Beet Bazar, Laxettipet Town & mdl, District : Mancherial 504215 (T.S.). Editor : Konda Praveen